వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...

విలేకరులు కావలెను

http://vaastavanestham.com

వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...

సంప్రదించండి

తెలంగాణ 8099779988

ఆంధ్రప్రదేశ్ 9985337979

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో

వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టలు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను

సంపుటి : 2 | సంచిక : 286 | మంగళవారం 21 మే 2024 | పేజీలు : 8 | వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri

పీసీసీ ఎవరికి వరించేనో?

- ఆశల పల్లకిలో పలువురు నేతలు
- జూన్ 4వ తేదీన ఫలితాలు వెలువడనున్నాయి
- ఆ తరువాత తెలంగాణ పీసీసీ చీఫ్ మార్పు జరిగే అవకాశాలు
- ఇక రాష్ట్ర పాలనా వ్యవహారాలపై రేవంత్ పూర్తి స్థాయి దృష్టి కేంద్రీకరించేలా, వెసులుబాటు కల్పించేందుకు గాను టీపీసీసీ బాధ్యతలను వేరొకరికి అప్పగిస్తారని ప్రచారం
- అధిష్టానంతో దగ్గర సంబంధం ఉన్న నేతలను ప్రసన్నం చేసుకునే పనిలో నాయకులు

హైదరాబాద్

తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల సంగ్రామం ముగిసింది. జూన్ 4వ తేదీన ఫలితాలు వెలువడనున్నాయి. ఆ తరువాత తెలంగాణ పీసీసీ చీఫ్ మార్పు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు గాంధీ భవన్ వర్గాలు చెబుతున్నాయి. కేంద్రంలో అధికార పీఠం ఎవరికి దక్కనుందో జూన్ 4న తేలనుంది. ఆ తర్వాత కాంగ్రెస్ హై కమాండ్ సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసే విషయంలో దృష్టి సారిస్తుందని నేతలు చెబుతున్నారు. పీసీసీ చీఫ్ గా జూన్ 26, 2021 లో రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ అధిష్టానం నియమించింది. అప్పటి నుండి రేవంత్ రెడ్డి సారధ్యంలో శాసన సభ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ ఎదుర్కొంది. జీరోగా ఉన్న తెలంగాణ కాంగ్రెస్ పార్టీనీ అధికారంలోకి తేవడంలో రేవంత్ రెడ్డి సఫలీకృతమయ్యారు. వెంటనే పార్లమెంట్ ఎన్నికలు రావడంతో రేవంత్ సారధ్యంలోనే మళ్లీ సార్వత్రిక ఎన్నికలకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగింది. ఆయా సర్వేలు చెప్పినట్లు రాష్ట్రంలో మెజార్టీ ఎంపీ స్థానాలు కాంగ్రెస్ దక్కించుకుంటుందన్న నమ్మకంలో హస్తం నేతలు ఉన్నారు. సారధ్య బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి తనదైన దూకుడుతో రేవంత్ రాజకీయాలు సాగించారు. వ్యూహాత్మకంగా బీఆర్ఎస్ పార్టీని గద్దె దింపే ప్రయత్నంలో సక్సెస్ అయ్యారు. పార్లమెంట్ ఎన్నికల్లోను -మిగతా3లో



యాదాద్రి భక్తులకు డ్రెస్‌కోడ్?

- యాదగిరిగుట్ట దేవస్థానం కీలక నిర్ణయం..
- జూన్ 1వ తేదీ నుంచి అమల్లోకి..
- స్వామి వారిని దర్శించే భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించాలని నిర్ణయం
- ఇప్పటికే ఆలయ ఈవో తో పాటు సిబ్బంది కూడా డ్రెస్ కోడ్‌ను పాటిస్తున్నారు.

యాదాద్రి

యాదాద్రి ఆలయ పరిధిలో కొత్త నిబంధనలు అమల్లోకి వచ్చాయి. యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం పరిధిలో ప్లాస్టిక్‌పై నిషేధం విధించారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ , వస్తువులు, కవర్లను నిషేధిస్తూ యాదాద్రి ఆలయ కార్యనిర్వహణాధికారి దేవస్థానంలోని వివిధ విభాగాలకు ఉత్తర్వులు జారీ చేశారు. ప్లాస్టిక్ -మిగతా3లో

ఒడిశాలో తొలిసారి బీజేపీ ప్రభుత్వం రానుంది

- బీజేడీ రాష్ట్రానికి ఏదైనా ఇచ్చి ఉంటే అది భూ మాఫియా, ఇసుక, బొగ్గు, మైనింగ్ మాఫియా మాత్రమే
- రాష్ట్రంలో తొలిసారి బీజేపీ ముఖ్యమంత్రిని ఎన్నుకోనుండటం ద్వారా ప్రజలు కొత్త చరిత్రను సృష్టించబోతున్నారు
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

2028 కోసం బీజేపీ వ్యూహాత్మక అడుగులు

- అన్ని పార్టీలకు అత్యంత కీలకంగా లోక్‌సభ ఎన్నికలు
- ఎందుకంటే లోక్‌సభ ఎన్నికల ఫలితాల ప్రభావం ప్రభుత్వ మనుగడపై ఉంటుందన్న చర్చ ఎక్కువగా ఉండటమే
- బీఆర్ఎస్ తరపున బీజేపీకి ఈ విషయంలో సాయం చేశారన్న గుసగుసలు కూడా గట్టిగానే వినిపిస్తున్నాయి

హైదరాబాద్

తెలంగాణలో లోక్ సభ ఎన్నికలు అన్ని పార్టీలకు అత్యంత కీలకంగా మారాయి. ఎందుకంటే లోక్‌సభ ఎన్నికల ఫలితాల ప్రభావం ప్రభుత్వ మనుగడపై ఉంటుందన్న చర్చ ఎక్కువగా ఉండటమే. కాంగ్రెస్ కన్నా బీజేపీకి ఎక్కవ సీట్లు వస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీజేపీ ఏ మాత్రం సహించని బీఆర్ఎస్ చీఫ్ భావిస్తున్నారు. ఇదే విషయాన్ని చాలా సార్లు చెప్పారు. బీఆర్ఎస్ తరపున బీజేపీకి ఈ విషయంలో సాయం చేశారన్న -మిగతా3లో

కాంగ్రెస్ 100 రోజుల హామీ అమలు కాలేదు

- రేవంత్ రెడ్డి సహా కాంగ్రెస్ నేతల హామీలు అమలు కాలేదు
- విద్యార్థులకు భరోసా కార్డు లేదు.. స్కూటీ ఇవ్వలేదు... నిరుద్యోగ భృతి రాలేదు
- టీచర్లపై లాఠీలు.. బడుగుజీవులకు జూటా హామీలు.. ఇదీ రేవంత్ రెడ్డి పాలన అని విమర్శ
- నిరుద్యోగ భృతిపై ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క చేతులెత్తేశారని వ్యాఖ్య
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతు రాకేశ్ రెడ్డికి ఓటేయాలని పిలుపు

నల్లగొండ

ఎన్నికలకు ముందు ప్రియాంక, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి... ఇలా ఎవరు ఇచ్చిన హామీ కూడా అమలు కాలేదని బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు అన్నారు. దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ తండ్రి కానిలాల్ నాయక్ ఇటీవల మృతి చెందారు. హరీశ్ రావు దేవరకొండకు వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా దేవరకొండలో ఏర్పాటు చేసిన మీడియా



సమావేశంలో మాట్లాడుతూ... టీచర్లపై లాఠీలు.. బడుగుజీవులకు జూటా హామీలు.. ఇదీ రేవంత్ రెడ్డి పాలన అని విమర్శించారు. కాంగ్రెస్ 100 రోజుల హామీ అమలు కాలేదన్నారు. విద్యార్థులకు భరోసా కార్డు లేదు.. స్కూటీ ఇవ్వలేదు... నిరుద్యోగ భృతి రాలేదని మండిపడ్డారు. నిరుద్యోగ భృతిపై ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క చేతులెత్తేశారన్నారు. ఉద్యోగులకు మూడు డీఏలు అన్నారని... కానీ ఒక్క డీఏ కూడా విడుదల చేయలేదని విమర్శించారు. రిటైర్డ్ -మిగతా3లో

అమెరికాలో తెలుగు మహిళకు అరుదైన గౌరవం

- కాలిఫోర్నియా తొలి తెలుగు జడ్జిగా జయ బాదిగ
- శాక్రమెంట్ కౌంటీ సుపీరియర్ కోర్టు జడ్జిగా నియామకం
- జయ బాదిగది ఏపీలోని విజయవాడ

హింసను రెచ్చగొట్టే రాజకీయ యాడ్స్‌ను ఆమోదించిన మెటా సంస్థ

న్యూఢిల్లీ: ప్రస్తుతం లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్న విషయం తెలిసిందే. అయితే న్యూస్ కోసం సోషల్ మీడియాపై జనం ఎక్కువగా ఆధారపడుతున్నారు. దీన్నే ఆధారం చేసుకుని .. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌కు చెందిన మెటా సంస్థ.. ఏఐ ఆధారిత పొలిటికల్ యాడ్స్‌ను రిలీజ్ చేస్తున్నట్లు ఓ నివేదిక ద్వారా తెలిసింది. ఎన్నికల వేళ తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడం, మతపరమైన హింసను ప్రేరేపించేలా మెటా సంస్థ ప్రయత్నిస్తున్నట్లు ఓ ఆంగ్ల పత్రిక కథనం రాసింది. ముస్లింలను టార్గెట్ చేసే రీతిలో దుర్భాషలాడుతూ కొన్ని యాడ్స్ ఫేస్‌బుక్‌లో దర్శనం ఇస్తున్నట్లు రిపోర్టులో వెల్లడించారు. చీడ పురుగును కాల్చివేద్దాం , హిందువుల రక్తం చిందుతోంది, ఈ వలసవాదుల్ని తరిమేద్దాం అన్న స్లోగన్స్ ఎఫ్‌బీలో కనిపిస్తున్నాయి. రాజకీయ నాయకులపై తప్పుడు సమాచారం చేరవేస్తున్నారని ఆ నివేదికలో తెలిపారు. ప్రతిపక్ష నేతను హతమార్చాలని, హిందువులను ఇండియా నుంచి వేరు చేయాలని ఆ నేతను ఉద్దేశిస్తూ ఓ పోస్టు చేశారని, దాని పక్కనే పాకిస్థాన్ జెండా ఉన్నట్లు కూడా యాడ్స్‌ను ప్రచారం చేస్తున్నట్లు నివేదికలో ఆరోపించారు. విషపూరిత యాడ్స్‌ను క్రియేట్ చేసి మెటా యాడ్ లైబ్రరీకి అప్పగించారని, ఫేస్‌బుక్-ఇన్‌స్టాగ్రామ్ డేటాబేస్ నుంచి ఆ యాడ్స్‌ను పబ్లిష్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇండియా సివిల్

వాచ్ ఇంటర్నేషనల్, కార్పొరేట్ అకౌంటబులిటీ సంస్థ ఇకో ఆ యాడ్స్‌ను తప్పుపట్టింది. రిపోర్టును తయారు చేసిన పరిశోధకులు మొత్తం 22 యాడ్స్‌పై స్టడీ చేశారు. ఇంగ్లీష్, హిందీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ భాషల్లో ఆ యాడ్స్ ఉన్నాయి. వాటిని మెటాకు అందజేశారు. దీంట్లో 14 యాడ్స్‌ను మెటా అప్రూవ్ చేసింది. అయితే ఏఐతో మ్యానిపులేట్ చేసిన ఇమేజ్‌లు ఉన్న యాడ్స్‌ను డిటెక్ట్ చేయడంలో మెటా సిస్టమ్స్ విఫలమైనట్లు తేలింది. ఏఐ ఆధారిత కాంటెంట్‌ను నియంత్రించేందుకు చర్యలు తీసుకున్నట్లు మెటా కంపెనీ చెబుతున్నా.. వాస్తవానికి ఆ యాడ్స్‌ను నియంత్రించడంలో ఆ కంపెనీ విఫలమైనట్లు తెలుస్తోంది. విద్వేషపూరిత మెసేజ్‌లను వ్యాప్తి చేస్తూ మెటా సంస్థ లాభాలు పొందుతున్నట్లు ఇకో సంస్థ ప్రచారకర్త మొయిన్ హమ్మద్ తెలిపారు. ఎవరు ఎటువంటి యాడ్స్ ఇచ్చినా.. డబ్బు కోసం మెటా సంస్థ ఆ యాడ్స్ గురించి తెలుసుకోకుండానే పబ్లిష్ చేస్తున్నట్లు ఆరోపించారు. రాజకీయాలకు, ఎన్నికలకు సంబంధించిన యాడ్స్‌ను గుర్తించడంలోనూ మెటా విఫలమైనట్లు ఆయన పేర్కొన్నారు. వాస్తవానికి మెటా పాలసీ ప్రకారం పొలిటికల్ యాడ్స్‌ను ముందుగా పరిశీలించిన తర్వాతే వాటిని ప్రచురణకు ఇవ్వాలి. కానీ దీనికి భిన్నంగా మెటా మార్కెటింగ్ నడుస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. కీలకమైన ఎన్నికల వేళ విష ప్రచారాన్ని, తప్పుడు సమాచారాన్ని అడ్డుకునే శక్తి మెటా వద్ద లేదని తేలినట్లు హమ్మద్ తెలిపారు. ఏఐ ఆధారిత ఇమేజ్‌లను కూడా మెటా గుర్తించలేకపోతున్నట్లు ఆయన ఆరోపించారు. ప్రపంచవ్యాప్తంగా ఎన్నికలు జరుగుతున్నప్పుడు.. మెటా సంస్థను ఎలా నమ్మగలమని ఆయన ప్రశ్నించారు.

ఒడిశాలో తొలిసారి బీజేపీ ప్రభుత్వం రానుంది

కటక్: అవినీతిపై ఒడిశాలోని బిజూ జదనతాదళ్ ప్రభుత్వాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి తప్పుపట్టారు. రాష్ట్రానికి ప్రభుత్వం కేవలం ల్యాండ్ మాఫియా, ఇసుక మాఫియా, బొగ్గు మాఫియా, మైనింగ్ మాఫియాలను ఇచ్చిందన్నారు. రాష్ట్రంలో తొలిసారి బీజేపీ ముఖ్యమంత్రిని ఎన్నుకోనుండటం ద్వారా ప్రజలు కొత్త చరిత్రను సృష్టించబోతున్నారని ఆయన జోస్యం చెప్పారు. కట్‌లో సోమవారంనాడు జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ, రాష్ట్రంలో హంగ్ అసెంబ్లీ వస్తుందని మీడియా చెబుతోందని, కానీ అది నిజం కాదని అన్నారు. ఒడిశాలో ప్రభుత్వాన్ని బీజేపీ ఏర్పాటు చేస్తుందన్నారు. బీజేడీ రాష్ట్రానికి ఏదైనా ఇచ్చి ఉంటే అది భూ మాఫియా, ఇసుక, బొగ్గు, మైనింగ్ మాఫియా మాత్రమేనని అన్నారు.

జూన్ 10న ఒడిశాలో ప్రమాణస్వీకారం..

"మహిళలు పెద్ద సంఖ్యలో ఇక్కడకు విచ్చేశారు. మొదటి సారి ప్రజల్లో ఎంతో ఉత్సుకత కనిపిస్తోంది. 25 ఏళ్ల తర్వాత కనిపిస్తున్న ఈ ఉత్సాహం చూస్తుంటే ఒడిశా కొత్త చరిత్రను



సృష్టించడం ఖాయమైనట్టే. జూన్ 10న ఒడిశాలో బీజేపీ తొలి ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం చేయడం తథ్యం. మీ అందరి ఆశీస్సులతో మోదీ ప్రభుత్వం ఢిల్లీలో మూడోసారి ప్రమాణస్వీకారం చేస్తుంది" అని మోదీ అన్నారు. ఒడిశాలోని అధికార బీజేడీ ప్రభుత్వంపై మోదీ విరుచుకుపడుతూ, కటక్ ప్రజల సమస్యలు బీజేడీ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. కటక్ చుట్టూ నదులున్నా తాగునీటి సమస్య ఉందని, ట్యాపుల ద్వారా నీళ్లు ఇవ్వాలని తాను కోరుకున్నప్పటికీ వాళ్లు అడ్డుకున్నారని ఆరోపించారు. బీజేడీ తప్పిదాలను ఈ ఎన్నికల్లో ప్రజలు శిక్షించబోతున్నారని, బీజేపీ ప్రభుత్వం తప్పదాలు, ప్రజలను లూటీ చేయడం పూర్తిగా ఈ ఎన్నికల్లో బయటపడ్డాయని చెప్పారు. బీజేడీ అవినీతితో యువత బాగా నష్టపోయిందని, వలసలు పోతున్నారని, పెట్టుబడులకు అవసరమైన వాతావరణాన్ని ప్రభుత్వం సృష్టించడంలేదని, ప్రతి రంగాన్ని ఆక్రమించిన మాఫియా ఇక్కడకు ఎలాంటి పోటీని అనుమతించడం లేదని అన్నారు. రాష్ట్రాన్ని దయనీయ స్థితిలోకి బీజేడీ నెట్టేసిందని అన్నారు. ఈ ఎన్నికలు చాలా విలువైనవనీ, రాష్ట్రాన్ని ధ్వంసం చేసిన వారందరినీ శిక్షించాలని పిలుపునిచ్చారు. కాగా, దీనికి ముందు కటక్‌లో మోదీ రోడ్‌షో నిర్వహించారు.

ప్రశాంతంగా ఐదో విడత పోలింగ్

సార్వత్రిక ఎన్నికల ఐదో విడత పోలింగ్ సోమవారం సాయంత్రం 5 గంటలకు ముగిసింది. 6 రాష్ట్రాలు, 2 కేంద్రపాలిత ప్రాంతాల్లోని 49 స్థానాలకు ఈరోజు పోలింగ్ జరిగింది. సాయంత్రం 5 గంటల వరకు 56.68 శాతం పోలింగ్ నమోదైంది. ఇప్పటి వరకు 5 విడతల్లో 430 లోక్ సభ స్థానాలకు పోలింగ్ పూర్తి అయింది. ఈ నెల 25వ తేదీన ఆరో విడత, జూన్ 1న ఏడో విడత పోలింగ్ జరగనుంది. దేశవ్యాప్తంగా ఐదో దశ ఎన్నికల్లో భాగంగా 8 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లోని 49 లోక్‌సభ స్థానాలకు ఇవాళ పోలింగ్ జరుగుతోంది. ఉదయం నుంచి ఓటర్లు బారులుతీరి తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. దాంతో సాయంత్రం 5 గంటల వరకు సగటున 56.68 శాతం పోలింగ్ నమోదైంది. పశ్చిమబెంగాల్‌లో రికార్డు స్థాయిలో 73 శాతం పోలింగ్ జరిగింది. ఈ మేరకు కేంద్ర

ఎన్నికల సంఘం డాటాను షేర్ చేసింది.

ఎన్నికల సంఘం డాటా ప్రకారం.. పశ్చిమబెంగాల్‌లో 73 శాతం, లధక్‌లో 67.15 శాతం, జార?ండ్‌లో 61.90 శాతం, ఒడిశాలో 60.55 శాతం, ఉత్తరప్రదేశ్‌లో 55.80 శాతం, జమ్ముకశ్మీర్‌లో 54.21 శాతం, బీహార్‌లో 52.35 శాతం, మహారాష్ట్రలో అత్యల్పంగా 48.66 శాతం పోలింగ్ నమోదైంది. ముంబైలో ఉదయం నుంచి కూడా పోలింగ్ నిరాశాజనకంగానే సాగుతున్నది.

అక్కడ సాయంత్రం 5 గంటల వరకు కూడా పోలింగ్ 50 శాతానికి మించలేదు. ముంబై నార్త్‌లో 46.91 శాతం, ముంబై నార్త్ సెంట్రల్‌లో 47.32 శాతం, ముంబై నార్త్ ఈస్ట్ 48.67 శాతం, ముంబై నార్త్ వెస్ట్ 49.79 శాతం, ముంబై సౌత్‌లో అత్యల్పంగా 44.22 శాతం, ముంబై సౌత్ సెంట్రల్‌లో 48.26 శాతం పోలింగ్ నమోదైంది.

వంతెనలు నిర్మిస్తేనే ఓట్లేస్తాం..

ఓటింగ్‌కు దూరంగా 3 గ్రామాల ప్రజలు..!

ఐదో దశ లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా దేశవ్యాప్తంగా ఎనిమిది రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లోని 49 లోక్‌సభ స్థానాలకు ఇవాళ పోలింగ్ జరుగుతోంది. అన్ని నియోజకవర్గాల్లో ఓటర్లు ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల దగ్గర బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. కానీ ఉత్తరప్రదేశ్‌లోని రెండు గ్రామాల్లో, జార?ండ్‌లోని ఓ గ్రామంలో మాత్రం ప్రజలు ఎన్నికలను బహిష్కరించారు. తమ గ్రామాల నుంచి ఇతర ప్రాంతాలకు రాకపోకలు సాగించేందుకు వంతెనలు లేవని, దాంతో తాము చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆయా గ్రామాల ప్రజలు చెబుతున్నారు. ఎన్నికల వచ్చినప్పుడల్లా వంతెనలు నిర్మిస్తామని హామీ ఇస్తున్న నేతలు.. ఆ తర్వాత ఆ హామీలను తుంగలో తొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే వంతెనలు నిర్మించిన తర్వాతనే తాము ఓటు వేస్తామని వారు స్పష్టం చేస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని కౌశాంబి జిల్లా హిసామ్‌పూర్ మర్హో గ్రామానికి చెందిన ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లాంటే తప్పకుండా రైల్వే ట్రాక్‌ను దాటాల్సిందే. ఇలా రైల్వే ట్రాక్‌ను దాటే ప్రయత్నంలో ఇప్పటికే 12 మంది ప్రాణాలు కోల్పోయారు. దాంతో రైల్వే ట్రాక్‌పై బ్రిడ్జి నిర్మించాలని ఆ గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా యూపీలో బారాబంకి జిల్లాకు చెందిన పరహాజీ గ్రామ వాసులది కూడా ఇదే బాధ. వారి

గ్రామానికి ఆనుకుని ఉన్న నదిపై వంతెన లేకపోవడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జార?ండ్ రాష్ట్రం హజారీబాగ్ లోక్‌సభ నియోజకవర్గంలోని కుసుంభా గ్రామానిది కూడా అదే దుస్థితి. హజారిబాగ్‌లోని ఎన్‌టీపీసీ ప్లాంట్ కారణంగా కుసుంభా గ్రామస్తులు ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే అడ్డంకిగా మారింది. దాంతో వారి రాకపోకల కోసం అండర్ పాస్ నిర్మించి ఇస్తామని ఎన్‌టీపీసీ చెబుతోంది. కానీ అండర్ పాస్‌తో తాగునీళ్ల సరఫరాకు, నిత్యావసరాల సరఫరాకు, వైద్య సేవలకు తాము ఎదుర్కొవాల్సి వస్తుందని, కాబట్టి అండర్‌పాస్‌కు బదులుగా బ్రిడ్జి నిర్మించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కారణాలతోనే మూడు గ్రామాల ప్రజలు ఇవాళ ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు.

తల్లిదండ్రులు ఓటేస్తే పిల్లలకు 10 మార్కులు

లక్నో : ఎన్నికల్లో గెలవడం కోసం అభ్యర్థులు ప్రజలకు వరాలు గుప్పిస్తారు. తాయిలాలు ఇస్తారు. ఇది సాధారణం. కానీ ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచేందుకు కూడా ఇప్పుడు అనేక సంస్థలు ప్రయత్నాలు చేస్తున్నాయి. ఎన్నికల సంఘంలో కలిసి పోలింగ్ శాతం పెంచడానికి ఆఫర్లు ప్రకటిస్తున్నాయి. ఇప్పటికే బిర్యానీ ఫ్రీ, ఆస్పత్రుల్లో ఓపీ ఫ్రీ, ఫ్లైట్ టికెట్ చార్జీల్లో రాయితీ, సినిమా టికెట్లలో డిస్కౌంట్ వంటి ఆఫర్లు ప్రకటించాయి. తాజాగా యూపీలోని ఓ స్కూల్ యాజమాన్యం తమ పాఠశాలలో చదివిలే పిల్లల తల్లిదండ్రులు ఓటు వేస్తే.. పిల్లలకు 10 మార్కులు అదనంగా ఇస్తామని ప్రకటించింది.దేశంలో సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ తుది దశకు చేరుకుంది. 543 స్థానాలకు 7 దశల్లో ఎన్నికలు నిర్వహిస్తోంది కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే నాలుగు విడతల్లో పోలింగ్ పూర్తయింది. మొదటి మూడు విడతల్లో 60 శాతం లోపే పోలింగ్ నమోదైంది. నాలుగో విడతలో కాస్త పెరిగింది. మే 21న ఐదో విడత పోలింగ్ జరుగనుంది. ఈ నేపథ్యంలో యూపీ రాజధాని లక్నోలోని స్కూళ్లు ఆఫర్లు ప్రకటిస్తున్నాయి. తమ స్కూళ్లలో చదివే పిల్లల తల్లిదండ్రులు ఓటే వేస్తే విద్యార్థులకు ఒక్కొక్కరికి 10 మార్కులు అదనంగా వేస్తామని సెయింట్ జోసెఫ్ విద్యా సంస్థల యాజమాన్యం ప్రకటించింది. అలాగే తమ స్కూళ్లలో పనిచేసే సిబ్బంది ఓటువేస్తే వారికి ఒక రోజు వేతనం అదనంగా ఇవ్వనున్నట్లు ప్రకటించింది. మే 21న యూపీలో ఎన్నికలు జరుగనున్నాయి.ఎన్నికల్లో ఎక్కువ మంది ఓటు వేయడం ద్వారా మంచి నేతను ఎన్నుకునే అవకాశం ఉంటుందని స్కూల్ యాజమాన్యం తెలిపింది. ఇప్పటి వరకు జరిగిన పోలింగ్ 50 శాతం, 60 శాతం నమోదైన నేపథ్యంలో ఐదో విడతలో పోలింగ్ పెంచేందుకు ఈ ఆఫ్ ప్రకటించినట్లు తెలిపింది. ప్రజాస్వామ్య పరిరక్షణకు పౌరులంతా ఓటు వేయాలని కోరింది.

కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీని 14 రోజులు పొడిగించండి..

ఢిల్లీ కోర్టులో ఈడీ పిటిషన్

ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో జైలుకు వెళ్లి, లోక్‌సభ ఎన్నికల ప్రచారం కోసం మధ్యంతర బెయిల్‌పై బయటికి వచ్చిన అర్వింద్ కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీని పొడిగించాలని కోరుతూ.. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కోర్టులో పిటిషన్ వేసింది. కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్ గడువు ముగియనున్న జూన్ రెండో తేదీలోపే ఆయన జ్యుడీషియల్ కస్టడీని రెండు వారాలు పొడిగించాలని ఈడీ తన పిటిషన్‌లో కోరింది. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో ఈడీ తన పిటిషన్‌ను దాఖలు చేసింది. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీకి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఈ ఏడాది మార్చి 21 ఈడీ కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేసింది. పలు దఫాలుగా ఈడీ కస్టడీలో విచారణ ఎదుర్కొన్న అనంతరం ఆయనను తీహార్‌జైలుకు పంపించారు. అయితే లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో తన పార్టీ అభ్యర్థుల తరఫున ప్రచారం నిర్వహించేందుకు బెయిల్ ఇవ్వాలని కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. కేజ్రీవాల్ పిటిషన్‌పై విచారణ జరిపిన అనంతరం సుప్రీంకోర్టు ఆయన మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అయితే కేజ్రీవాల్ ఎన్నికల ఫలితాలు వెలువడే వరకు బెయిల్ కావాలని అభ్యర్థించగా.. కోర్టు మాత్రం ఏడో దశ లోక్‌సభ ఎన్నికల పోలింగ్ మరుసటి రోజు వరకు బెయిల్ మంజూరు చేసింది. జూన్ 2 తేదీన బెయిల్ గడువు ముగియగానే జూన్ 3న జైలులో లొంగిపోవాలని ఆదేశించింది.

ఛత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం...

కవార్దా: ఛత్తీస్‌గఢ్‌లోని కవార్ధా జిల్లాలో విషాద ఘటన చోటుచేసుకుంది. ప్రయాణికులతో వెళ్తున్న పికప్ వాహనం బోల్తాపడి 18 మంది దుర్మరణం పాలయ్యారు. మరో 10 మంది గాయపడ్డారు. సోమవారం తెల్లవారుజామున ఈ ఘటన చోటుచేసుకుంది. అతివేగం కారణంగా వాహనం అదుపు తల్లి బోల్తాపడినట్టు ప్రాథమిక విచారణలో తెలిసింది. స్థానిక అధికారులు ఘటనా స్థలానికి తక్షణ సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రులకు తరలించారు.

రాష్ట్ర ప్రభుత్వం దిగ్భ్రాంతి

పికప్ వాహనం బోల్తాపడి భారీ దుర్ఘటన చేటుచేసుకోవడంపై రాష్ట్ర ప్రభుత్వం దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. బాధితులకు తక్షణ సాయం అందిస్తామని ప్రకటించింది. వారి కుటుంబ సభ్యులకు ఉపముఖ్యమంత్రి అరుణ్ సావో ఒక ట్వీట్‌లో సంతాపం తెలిపారు. అడువుల్లో తేయాకు సేకరించి ఇంటికి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్టు తెలిసిందని చెప్పారు. ఈ ప్రమాదంలో 15 మంది మరణించగా, 10 మంది గాయపడినట్టు కబీర్‌ధామ్ పోలీస్ సూపరిటెండెంట్ డాక్టర్ అభిషేక్ పల్లవ్ ధ్రువీకరించారు.

అమెరికాలో తెలుగు మహిళకు అరుదైన గౌరవం

అగ్రరాజ్యం అమెరికాలో తెలుగు మహిళ జయ బాదిగకు అరుదైన గౌరవం దక్కింది. కాలిఫోర్నియాలోని శాక్రమెంట్ కౌంటీ సుపీరియర్ కోర్టు జడ్జిగా ఆమె నియమితులయ్యారు. దీంతో తెలుగు రాష్ట్రాల నుంచి కాలిఫోర్నియాలో జడ్జిగా బాధ్యతలు చేపట్టిన తొలి వ్యక్తిగా నిలిచారు. 2022 నుంచి ఇదే కోర్టులో కమీషనర్‌గా కొనసాగుతున్నారు. ఏపీలోని విజయవాడకు చెందిన జయ బాదిగ.. హైదరాబాద్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. అనంతరం అమెరికా వెళ్లిన ఆమె బోస్టన్ విశ్వవిద్యాలయంలో ఎంఏ పూర్తి చేశారు. ఆ తర్వాత శాంటా క్లారా విశ్వవిద్యాలయం నుంచి లా పట్టా అందుకున్నారు. 2009లో కాలిఫోర్నియా స్టేట్ బార్ ఎగ్జామ్ క్లియర్ చేశారు. 10 ఏళ్లకు పైగా న్యాయవాద వృత్తిలో ప్రైవేట్ ప్రాక్టీస్‌లో కొనసాగుతున్నారు. ఈ క్రమంలో లాభాపేక్ష లేకుండా పలు కేసుల్లో ప్రభుత్వం తరఫున వాదించారామె. అలాగే మెక్‌జార్జ్ స్కూల్ ఆఫ్ లాలో అధ్యాపకురాలిగాను పని చేశారు.

ఓటమి భయంతో మోదీ సర్కార్ కుయుక్తులు

దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో లోక్‌సభ ఎన్నికల ఐదో దశ పోలింగ్ ముగిసింది.ఐదో దశలో భాగంగా ముంబై సహా మహారాష్ట్రలోని 13 లోక్‌సభ నియోజకవర్గాల్లో పోలింగ్ జరిగింది. ఇక తమకు ఆధిక్యం లభించే ప్రాంతాల్లో అధికారుల నిర్వాకం కారణంగా పోలింగ్ శాతం తక్కువగా నమోదైందని శివసేన (యూబీటీ) చీఫ్, మహారాష్ట్ర మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రే అన్నారు. తమకు పట్టున్న ప్రాంతాల్లో ఈవీఎంలను సరిగ్గా ఏర్పాటు చేయలేదని, యంత్రాలు పనిచేయలేదని ఆందోళన వ్యక్తం చేశారు. మోదీ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరించడం వల్లే ఈ లోపాలు తలెత్తాయని చెప్పారు. ఓటమి భయంతో కాషాయ పాలకులు ఈసీ ద్వారా కుయుక్తులకు తెగబడ్డారని ఆరోపించారు. తమకు అనుకూలంగా ఓటింగ్ జరిగే ప్రాంతాల్లో ఉద్దేశపూర్వకంగా పోలింగ్ శాతాన్ని తగ్గించారని అన్నారు. ఎన్నికల కమిషన్ పక్షపాత వైఖరితో వ్యవహరించిందని అన్నారు. కొన్ని వర్గాల ప్రజలను గుర్తింపు కార్డులు చూపాలని పదేపదే విసిగించారని ఆరోపించారు. ఓటమి భయంతో ఈసీని మోదీ ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని దుయ్యబట్టారు.

పీసీసీ ఎవరికి వరించేనో?

-మొదటి పేజి తరువాయి

మంచి ఫలితాలు సాధించే అవకాశం ఉందని కాంగ్రెస్ అగ్రనాయకత్వం నమ్మకంతో ఉంది. ఇక రాష్ట్ర పాలనా వ్యవహారాలపై రేవంత్ పూర్తి స్థాయి దృష్టి కేంద్రీకరించేలా, వెసులుబాటు కల్పించేందుకు గాను టీపీసీసీ బాధ్యతలను వేరొకరికి అప్పగిస్తారని ప్రచారం సాగుతోంది. దీంతో తెలంగాణ కాంగ్రెస్ నేతలు తమ అదృష్టాన్ని పరీక్షించుకునే అవకాశాలను పరిశీలిస్తున్నారు. అధిష్టానంతో దగ్గర సంబంధం ఉన్న నేతలను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత మంత్రి వర్గ విస్తరణ చేపట్టే అవకాశం ఉంది. ముఖ్యమంత్రితో కలుపుకుని రాష్ట్ర క్యాబినెట్ సంఖ్య 18 ఉండాలి. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి సహా 12 మంది క్యాబినెట్లో ఉన్నారు. మిగిలిన ఆరు ఖాళీలను పూర్తి చేయాల్సి ఉంది. ఇప్పటికే దీని మీద అధిష్టానానికి ఓ క్లారిటీ ఉందని, సామజిక వర్గాలవారీగా, జిల్లాల వారీగా ప్రాతినిధ్యం ఇచ్చే రీతిలో మిగిలిన ఆరు స్థానాలను భర్తీ చేస్తారని కాంగ్రెస్ సీనియర్ నేతలు చెబుతున్నారు. ఈ తంతు ముగియగానే.. పీసీసీ సారధ్య బాధ్యతలను రేవంత్ రెడ్డి నుంచి తప్పించి పూర్తిగా పాలనపై దృష్టి సారించేలా వెసులుబాటు కల్పిస్తారని చెబుతున్నారు. కొత్త పీసీసీ చీఫ్ గా సీనియర్ నేతకు అవకాశం దక్కుతుందంటున్నారు. ఈక్రమంలో ఇప్పటికే ఆయా సామాజిక వర్గాల నుంచి కీలక నేతలు తమ వంతు ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు సమాచారం. కాంగ్రెస్ అగ్రనేతలను కలిసినప్పుడల్లా తమ సీనియారిటీనీ, పార్టీ సేవలను, అధిష్టానం పట్ల తమ విధేయతను ప్రకటిస్తున్నట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. అయితే పీసీసీ చీఫ్ రేసులో మంత్రి భట్టి విక్రమార్క సహా, ప్రస్తుత పీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి, ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్, మాజీ ఎమ్మెల్యే సంపత్, మధుయాష్కీ గౌడ్, మహేష్ కుమార్ గౌడ్ వంటి నేతలు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. అయితే అధిష్టానం ఎవరికి అభయహస్తం ఇస్తుందో మాత్రం వేచి చూడాల్సిందే. పీసీసీ చీఫ్ గా రేవంత్ రెడ్డి వందకు వంద శాతం సక్సెస్ కావడంతో ఆ తర్వాత పగ్గాలు స్వీకరించే నేత కుడా ఆ మేరకు సామర్థ్యంగల వ్యక్తే ఉండాలన్నది అధిష్టానం యోచనగా పార్టీ సీనియర్ నేతలు చెబుతున్నారు. అంతే కాకుండా గాంధీ కుటుంబం పట్ల విధేయత తప్పనిసరి అర్హతగా కాంగ్రెస్ చరిత్ర తెలిసిన వారు ఎవరయినా చెబుతారు. అంతే కాకుండా.. ఏ సామాజిక వర్గానికి ఈ దఫా అవకాశం ఇస్తారా అన్నది కూడా పార్టీ లో ఉత్కంఠకు తెరలేపుతోంది. పీసీ చీఫ్ గా ఎస్సీ సామాజిక వర్గం నుండి అవకాశం ఇస్తారా.. లేక బీసీల నుండి అవకాశం ఇస్తారా అన్న చర్చ సాగుతోంది. లేదంటే... ఓసీల నుండి అంటే రెడ్డి సామాజిక వర్గానికే మళ్లీ ఆ పీఠం దక్కుతుందా అన్న అంశంపైన పార్టీలో చర్చలు సాగుతున్నాయి. ఏది ఏమైనా... వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి కాంగ్రెస్ ను మరింత పటిష్టం చేసే కార్యచరణలో భాగంగానే పీసీసీ పీఠం సమర్థుడైన వ్యక్తికి దక్కుతుందని, ఇప్పటికే అన్ని రకాలుగా పార్టీ హైకమాండ్ ఈ విషయంలో తనకు కావాల్సిన సమాచారం సేకరించిందని హస్తం నేతలు చెబుతున్నారు. అయితే సీఎం రేవంత్ రెడ్డి ఎవరికి ఓటు వేస్తారా అన్న విషయం పైన చర్చలు సాగుతున్నాయి. అటు ప్రభుత్వం ? ఇటు పార్టీ సమన్వయంతో నడవాలంటే.. రేవంత్ రెడ్డికి సహకరించే వ్యక్తే పీసీసీ చీఫ్ గా ఉండవచ్చని.. ఈ అంశం కూడా పీసీసీ చీఫ్ ఎంపికలో ప్రధాంగా మారవచ్చన్న ఉహాగానాలు వెలువడుతున్నాయి. అటు సోనియా గాంధీ సహా, రాహుల్, ప్రియాంకలతో రేవంత్ కున్న సంబంధాల దృష్ట్యా ఈ ఎంపికలో రేవంత్ పాత్ర ప్రముఖంగా ఉండవచ్చని చెబుతున్నారు. ఏది ఏమైనా పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తర్వాత పీసీసీ చీఫ్ మారడం ఖాయమని... స్థానిక సంస్థల ఎన్నికలకు కొత్త సారధి నేతృత్వంలోనే తెలంగాణ కాంగ్రెస్ వెళ్లనున్నట్లు ఆ పార్టీ సీనియర్ నేతలు చెబుతున్నారు. ఈ కారణంగా ఇప్పటి నుండే... పార్టీ అగ్రనేతల కనుసన్నల్లో పడేందుకు ఆశావాహులు తమ ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లోను పార్టీ ముఖ్య పదవిని దక్కించుకునేలా వ్యూహాలు సిద్ధం చేసుకుంటున్నారు.

యాదాద్రి భక్తులకు డ్రెస్‌కోడ్?

-మొదటి పేజి తరువాయి

వాటర్ బాటిల్స్ , వస్తువులు, కవర్ల స్థానముల్లో ప్లాస్టికేతర వస్తువులను మాత్రమే వాడాలని పేర్కొన్నారు.

ప్రసిద్ధ ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో భక్తులకు ఇకనుంచి డ్రెస్ కోడ్ తప్పనిసరి కానుంది. లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించే భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించాలని యాదగిరిగుట్ట దేవస్థానం నిర్ణయించింది. స్వామి వారి ఆలయంలో వివిధ సేవలో పాల్గొనే భక్తులు తప్పనిసరిగా సంప్రదాయ దుస్తులు ధరించే నియమం జూన్ 1 నుంచి అమల్లోకి రానుంది.

యాదాద్రి ఆలయ పునర్నిర్మాణం తర్వాత ఏకశిఖరవాసుడు, లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకునే భక్తుల సంఖ్య నానాటికి పెరుగుతోంది. ఇప్పటికే ఆలయ ఈవో తో పాటు సిబ్బంది కూడా డ్రెస్ కోడ్‌ను పాటిస్తున్నారు. హిందూ సంప్రదాయాన్ని ప్రతిబింబించేలా శ్రీలక్ష్మీ యాదాద్రి నరసింహస్వామి క్షేత్రానికి వచ్చే భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించేలా చర్యలు చేపట్టాలని యాదగిరిగుట్ట దేవస్థానం నిర్ణయించింది. తాజాగా లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో జరిగే నిత్య కల్యాణం, హోమం, జోడు సేవలు, శ్రీసుదర్శన నారసింహ హోమం, శ్రీసత్యనారాయణ స్వామి వ్రతాలు వివిధ ఆర్జిత సేవల్లో పాల్గొనే భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించేలా నియమాన్ని అమలు చేయాలని దేవస్థానం నిర్ణయించింది. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలోనే యాదాద్రిలో భక్తులు వీఐపీ బ్రేక్ దర్శనానికి కూడా డ్రెస్ కోడ్ తప్పనిసరి చేసింది. స్వామి వారి బ్రేక్ దర్శనానికి వచ్చే భక్తులకు తప్పనిసరిగా ఈ నిబంధన వర్తిస్తుందని, అదేవిధంగా సాధారణ ధర్మ దర్శనం

క్యూలైన్ లో వచ్చే భక్తులకు ఈ నియమం నుండి మినహాయింపు ఇస్తున్నట్లు యాదగిరిగుట్ట దేవస్థానం ఈవో భాస్కర్ రావు తెలిపారు. ఆలయంలో జూన్ 1 నుంచి డ్రెస్ కోడ్ నియమాన్ని కచ్చితంగా అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు.

ఆలయంలో ఆధ్యాత్మికత, భక్తి భావాన్ని పెంచేందుకే ఇలాంటి నియమాలు అమలు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు యాదాద్రీశుడి క్షేత్ర మహత్యం తెలిపేలా సైన్ బోర్డులను ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు, బోర్డులోనే క్యూఆర్ కోడ్ తో స్కాన్ చేస్తే ఫోన్ లో తెలుగు, హిందీ, ఇంగ్లిష్ భాషల్లో క్షేత్ర మహత్మ్యం వివరాలు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఈవో భాస్కర్ రావు చెబుతున్నారు. జూన్ 1వ తేదీ నుంచి అమలయ్యే సంప్రదాయ దుస్తుల ధరింపుపై భక్తులందరూ సహకరించాల్సిందిగా ఆయన కోరారు.

2 లక్షల ఉద్యోగాలు ఇచ్చినప్పటికీ.. నిరుద్యోగులకు దూరమయ్యాం

నిరుద్యోగులు, యువతకు మేం దూరమయ్యాం

గత పదేండ్లలో దేశంలో ఎక్కడా చేయని విధంగా ఉపాధి కల్పన కల్పించాం

2014 నుంచి 2024 వరకు కేసీఆర్ ప్రభుత్వం 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చింది

కేసీఆర్ నాయకత్వంలో 33 మెడికల్, నర్సింగ్ కాలేజీలు

భద్రాద్రి కొత్తగూడెం : పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ రంగంలో 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చాం.. ప్రయివేటు రంగంలో 24 లక్షల మందికి ఉపాధి కల్పించాం. అయినప్పటికీ నిరుద్యోగులకు, యువతకు దూరం అయ్యామని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఇల్లందు నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సభలో కేటీఆర్ పాల్గొని బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్ రెడ్డికి మద్దతుగా ప్రసంగించారు.ఐదారు నెలల కిందట కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలని ఊదరగొట్టింది. మొత్తానికి అరచేతిలో వైకుంఠం చూపెట్టి అధికారంలోకి వచ్చింది. అధికారం కోల్పోయినందుకు బాధలేదు. అధికారం శాశ్వతం కాదు. మార్పు అని ఓటేసిన పాపానికి.. గత ప్రభుత్వంలో ఏం జరిగింది..? ఈ ప్రభుత్వంలో ఏం జరుగుతుంది..? అనేది తెలంగాణ ప్రజలకు అర్థమవుతుందని కేటీఆర్ పేర్కొన్నారు.

సోషల్ మీడియాలో దుష్ప్రచారం..

నిరుద్యోగులు, యువతకు మేం దూరమయ్యాం. గత పదేండ్లలో దేశంలో ఎక్కడా చేయని విధంగా ఉపాధి కల్పన కల్పించాం. 2014 నుంచి 2024 వరకు కేసీఆర్ ప్రభుత్వం 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చింది. ఏ డిపార్ట్‌మెంట్‌లో ఎన్ని ఉద్యోగ నియమాకాలు జరిగాయో లెక్కలతో సహా మీ ముందు పెడుతాం. ఈ దేశంలో ఇంతకంటే గొప్పగా ఉపాధి కల్పన జరగలేదు. మీరేన్ని ఉద్యోగాలు భర్తీ చేశారో చెప్పండి అని అడిగితే కాంగ్రెస్, బీజేపీ నాయకుల వద్ద సమాధానం లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ చేసినప్పటికీ ఈ ప్రభుత్వం పని చయలేదని సోషల్ మీడియాలో దుష్ప్రచారం జరిగింది. చదువుకున్న యువత ఈ వాదనకు ఆకర్షితులై మాకు దూరమయ్యారు. దయచేసి వాస్తవాలను తెలుసుకోవాలని మనవి. మేం ఉద్యోగాలు కల్పించిన విషయాన్ని మేం ప్రచారం చేసుకోలేదు. అది మా తప్పు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఉద్యోగం రాదు కాబట్టి ప్రయివేటు రంగంలో ఉద్యోగాలు కల్పించాం. ప్రయివేటు రంగంలో పెట్టుబడులు తీసుకొచ్చి ఉద్యోగాలు కల్పించాం. దాదాపు 24 లక్షల మందికి ఉపాధి అవకాశాలు సృష్టించాం. హైదరాబాద్‌తో పాటు జిల్లాల్లో ఉపాధి కల్పనకు ప్రయత్నం చేశామని కేటీఆర్ తెలిపారు.

ఆ విషయంలో ప్రతిపక్షం వైపు నిలబడాలి: కేటీఆర్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి అంటే చైతన్య గడ్డ అయిన కొత్తగూడెం ప్రజలు ప్రతిపక్షం వైపు నిలబడాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. .వరంగల్ – ఖమ్మం – నల్లగొండ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కొత్తగూడెం క్లబ్‌లో సోమవారం పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలను అప్రమత్తం చేశామని.. అయినా ప్రజలు మార్పు కోరుకున్నారని చెప్పారు. కాంగ్రెస్ మాయమాటలను నమ్మి మోసపోయమని ప్రజలు ఇప్పుడు గ్రహిస్తున్నారని చెప్పారు. ప్రత్యక్ష ఎన్నికలో గెలిచిన పార్టీలు నియంతృత్వ పోకడులకు అడ్డుకట్ట వేయడానికి రాజ్యసభ, శాసనమండలి వ్యవస్థలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు ప్రశ్నించేందుకే గ్రాడ్యుయేట్లు ప్రతిపక్ష అభ్యర్థి రాకేష్ రెడ్డిని గెలిపించాలని కోరారు.

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారెంటీల్లో ఎన్ని హామీలు అమలు చేశారో ప్రజలు ఆలోచించుకోవాలని కోరారు. సమర్థ ప్రతిపక్షం కోసం ప్రశ్నించే బీఆర్ఎస్‌కు ప్రజలు అండగా నిలవాలని కేటీఆర్ కోరారు. ఈ సమ్మేళనంలో కేటీఆర్, రాకేష్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు రేగా కాంతారావు, వనమా వెంకటేశ్వరరావు, హరిప్రియ, తాటి వెంకటేశ్వర్లు, మెచ్చా నాగేశ్వరరావు, బీఆర్ఎస్ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

కేసీఆర్ నాయకత్వంలో 33 మెడికల్, నర్సింగ్ కాలేజీలు

మహబూబాబాద్ జిల్లాను చేయడమే కాకుండా మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేశాం. వైద్య విద్య చదవే అవకాశం దొరికింది. కొత్తగూడెంలో కూడా మెడికల్, నర్సింగ్ కాలేజీ, ఖమ్మంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్‌దే. 65 ఏండ్లలో తెలంగాణలో ఏర్పాటైంది 3 మెడికల్ కాలేజీలు మాత్రమే. తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ నాయకత్వంలో 33 మెడికల్, నర్సింగ్ కాలేజీలు ఏర్పాటు చేశాం. విద్యావ్యాప్తి, ఉపాధి కల్పనకు, ప్రయివేటు రంగంలో పెట్టబడులకు, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి కృషి చేశామని కేటీఆర్ తెలిపారు.

నాట్లప్పుడు రైతుబంధు వేస్తే లాభం.. కోతలప్పుడు వేస్తే ఏం లాభం..?

బీఆర్ఎస్ ప్రభుత్వంలో నాట్లప్పుడు కేసీఆర్ రైతుబంధు వేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఓట్లప్పుడు రేవంత్ రెడ్డి రైతుబంధు వేశారని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. నాట్లప్పుడు రైతుబంధు వేస్తే లాభం.. కోతలప్పుడు వేస్తే ఏం లాభం అని రేవంత్ సర్కార్‌ను కేటీఆర్ నిలదీశారు. ఇల్లందు నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సభలో కేటీఆర్ పాల్గొని బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్ రెడ్డికి మద్దతుగా ప్రసంగించారు. తెలంగాణలో ఏ గ్రామానికి, పట్టణానికి, జిల్లా కేంద్రానికి వెళ్లిన ప్రస్ఫుటమైన మార్పు కనబడుతుంది.

2028 కోసం బీజేపీ వ్యూహాత్మక అడుగులు

-మొదటి పేజి తరువాయి

గుసగుసలు కూడా గట్టిగానే వినిపిస్తున్నాయి. కొన్ని స్థానాల్లో బలహీన అభ్యర్థులను పెట్టడం.. కొన్ని స్థానాల్లో పెద్దగా ప్రచారం చేయకపోవడం వంటి వ్యూహాల ద్వారా బీజేపీకి మేలు చేశారని అంటున్నారు. కానీ ఇది బీజేపీతో ఒప్పందం చేసుకుని చేసింది కాదని .. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ సొంత రాజకీయమన్న అభిప్రాయం ఎక్కువగా ఉంది. ఎందుకంటే.. రేవంత్ సర్కార్ ను టార్గెట్ చేయడం. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పటి నుండి ఆ ప్రభుత్వం ఉండదని పదే పదే అభిప్రాయం చెప్పేవారే ఎక్కువగా ఉన్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ నేతలు. ఎలా జరుగుతుందో కూడా విశ్లేషించేవారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు పరిమితంగా సీట్లు వస్తాయని.. ఆ తర్వాత బీజేపీ ఆ ప్రభుత్వాన్ని పడగొట్టేస్తుందని అంచనాలు వేస్తూ వచ్చారు. కేసీఆర్ కూడా తమ పార్టీ సమావేశాల్లో ఇవే చెబుతూ వచ్చారు. వందకుపైగా ఎమ్మెల్యేలు ఉన్న తన ప్రభుత్వాన్నే కూల్చేందుకు బీజేపీ నేతలు ప్రయత్నించారని కాంగ్రెస్ కు సహించే ప్రశ్నే ఉండదని ఆయన అభిప్రాయం. ఈ పరిస్థితి తీసుకు రావడానికి ప్రత్యక్షంగానో.. పరోక్షంగానో కేసీఆర్ బీజేపీకి సహకరిస్తున్నారని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత పెరిగిందని తేల్చేందుకు బీజేపీకి సైలెంట్ గా సపోర్టు చేశారని. ఫలితంగా కాంగ్రెస్, బీజేపీ మధ్య గట్టి పోరాటం లోక్ సభ ఎన్నికల్లో జరిగిందని అంటున్నారు. కాంగ్రెస్ కన్నా బీజేపీకి ఒక్క సీటు ఎక్కువగా వస్తే అసలు కథ ప్రారంభమవుతుందని బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ భావిస్తున్నారని అనుకోవచ్చు. బీఆర్ఎస్ ప్లాన్ ప్రకారం.. బీజేపీ ఎక్కువ సీట్లు సాధిస్తే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేసి.. బీఆర్ఎస్ తో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని కేసీఆర్ అనుకుంటున్నారు. నిజానికి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చాలంటే కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కూడా ఆకర్షించాలి. అలా చేసినా బీఆర్ఎస్ సాయంతోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సి ఉంటంది. చెడ్డ పేరు అంతా బీజేపీకి వస్తుంది. కానీ అధికారంలో బీఆర్ఎస్ కు భాగస్వామ్యం లభిస్తుంది. కేసీఆర్ ఇదే ఆలోచించారని అంటున్నారు. కానీ బీజేపీ ఈ విషయంలో అంత తేలికగా కేసీఆర్ ట్రాప్ లో పడే అవకాశం ఉండదని అంచనా వేస్తున్నారు. ఎందుకంటే. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కన్నా ఎక్కువ సీట్లు వస్తే తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకునే ప్రయత్నం బీజేపీ చేస్తుందని.. ఉన్న పళంగా బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కూలగొట్టేసి.. ఆ పార్టీతో కలిసి అధికారం చేపట్టాలని అనుకోకపోవచ్చనని చెబుతున్నారు. బీజేపీ ప్రధమంగా బీఆర్ఎస్ పైనే దృష్టి పెట్టే అవకాశాలు ఉన్నాయి. బీఆర్ఎస్ ఉనికిని వీలైనంతంగా పరిమితం చేసేందుకు ప్రయత్నిస్తుంది. కిషన్ రెడ్డి కూడా అదే చెబుతున్నారు . వచ్చే ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ ఉనికి ఉండదని అంటున్నారు. ఎన్నికల ఫలితాల్లో బీఆర్ఎస్ కనీస బలం చూపించలేకపోతే ముఖ్యంగా గట్టి ఓటు బ్యాంక్ ను కాపాడుకోలేకపోతే మొదటికే మోసం వస్తుంది. ఆ పార్టీకి చెందిన క్యాడర్ ను బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పంచుకుంటాయి. ఎక్కువగా బీజేపీ పంచన చేరిపోతారు. ఎందుకంటే.. మరో రెండు, మూడేళ్ల తర్వాత అయినా కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయంగా నిలబడే పార్టీగా బీజేపీనే చూస్తారు. అందుకే ఆ పార్టీలో చేరిపోతారు. బీఆర్ఎస్ బలహీనపడుతుంది. క్రమంగా బీఆర్ఎస్ స్థానాన్ని బీజేపీ ఆక్రమిస్తుంది. ఎమ్మెల్యేల చేరికలతో అసెంబ్లీలోనూ ప్రతిపక్ష స్థానానికి చేరుతుంది బీజేపీ. తాము బలపడేందుకు అయినా.. బీఆర్ఎస్ పార్టీని బలహీనం చేసేందుకు తెలంగాణలో కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ అన్న పరిస్థితి ఉన్నట్లుగా తెచ్చేందుకు ప్రధానంగా కొంత కాలం అయినా కాంగ్రెస్ ప్రభుత్వం జోలికి వచ్చేందుకు బీజేపీ సిద్ధపడదు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల కారణంగా ఇవాళ కాకపోతే రేపైనా ప్రజలు ప్రభుత్వంపై తిరుగబడతారన్న భావన బీజేపీలో ఉంది. ఎంత అసంతృప్తి చెందితే బీజేపీకి అంత మేలు జరుగుతుంది. ఇంత కాలం అన్ని పార్టీలకు చాన్సిచ్చారు.. బీజేపీకి ఒక్క చాన్స్ ఇవ్వమని అడగితే.. ప్రజలు స్పందించే అవకాశం ఉంది. అందుకే పార్లమెంట్ ఎన్నికల తర్వాత అందరూ ఊహించుకుంటున్నట్లుగా బీజేపీకి అత్యధిక సీట్లు వచ్చినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చే ఢోకా ఉండు. కానీ బీఆర్ఎస్ కు మాత్రం బీజేపీ నుంచి పెను సవాళ్లు ఎదురు కానున్నాయి.

కాంగ్రెస్ 100 రోజుల హామీ అమలు కాలేదు

-మొదటి పేజి తరువాయి

ఉద్యోగులకు పెన్షన్ బెనిఫిట్ ఇవ్వలేదన్నారు. మెరుగైన పీఆర్సీని ఉద్యోగులకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. విద్యావంతులు, నిరుద్యోగులు ఆలోచన చేసి ఓటేయాలని పిలుపునిచ్చారు. ప్రశ్నించే గొంతు రాకేశ్ రెడ్డిని ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడమంటే ఆ పార్టీ మోసాన్ని బలపరిచినట్లవుతుందని హెచ్చరించారు. ప్రైవేటు కాలేజీలకు ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వడం లేదన్నారు. జర్నలిస్టులకు రూ.100 కోట్లు ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు కోటలు దాటుతున్నాయని... చేతలు మాత్రం గడప దాటడం లేదని ఎద్దేవా చేశారు. ఉద్యోగులకు మూడు డీఏలు అన్నారు.. ఒక్క డీఏ కూడా రిలీజ్ చేయని కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులను మోసం చేసింది. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ బెనిఫిట్ ఇవ్వలేదు. మెరుగైన పీఆర్సీని ఉద్యోగులకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. విద్యావంతులు, నిరుద్యోగుల్లారా.. ఆలోచన చేసి ఓటు వేయాలి.. మీ ఓటుతో గుణపాఠం చెప్పండి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతు రాకేష్ రెడ్డిని గెలించాలి అని హరీశ్‌రావు కోరారు. కాంగ్రెస్‌కు ఓటేయడమంటే కాంగ్రెస్ మోసాన్ని బలపరిచినట్లవుతుంది. ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు ఇబ్బందులు పడుతున్నాయి. యాజమాన్యాలు, విద్యావంతులు ఆలోచన చేసి ఓటు వేయాలి. జర్నలిస్టులకు వంద కోట్లు ఇస్తామని, వంద పైసలు కూడా ఇవ్వలేదు. వంద పైసలు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి. కాంగ్రెస్ ప్రభుత్వ మాటలు కోటలు దాటుతున్నాయి.. చేతలు మాత్రం గడప దాటడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కనువిప్పు కలగాలంటే రాకేష్ రెడ్డిని గెలిపించాలని హరీష్ రావు విజ్ఞప్తి చేశారు.

చెడ్డీ గ్యాంగ్ తరహాలో చుడీదార్ గ్యాంగ్... ఎక్కడో కాదు హైదరాబాదులోనే!

గతంలో హైదరాబాదులో చెడ్డీ గ్యాంగ్ విజృంభణ

నిక్కర్లు, బనియన్లు ధరించి దోపిడీలు

అదే కోవలో ఇప్పుడు చుడీదార్లు ధరించి దొంగతనాలు

ఎస్ఆర్ నగర్ పీఎస్ పరిధిలోని జెక్ కాలనీలో ఘటన

హైదరాబాద్ నగరం, శివారు ప్రాంతాల్లో చెడ్డీ గ్యాంగ్ దొంగతనాల గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. టైట్ నిక్కర్లు, బనియన్లు మాత్రమే ధరించి చోరీలకు పాల్పడడం ఈ ముఠా ప్రత్యేకత. ఇప్పుడు చెడ్డీ గ్యాంగ్ తరహాలోనే చుడీదార్ గ్యాంగులు బయల్దేరినట్టు అర్థమవుతోంది. అందుకు వీడియోనే నిదర్శనం. ఎస్ఆర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జెక్ కాలనీలో వెంకటేశ్వరరావు అనే వ్యక్తి ఆకృతి ఆర్కేడ్ అపార్ట్ మెంట్ లో నివసిస్తున్నారు. చుడీదార్ ధరించిన దొంగలు ఆయన ఇంట్లోకి చొరబడి రూ.1 లక్ష నగదు, ఒక ల్యాప్ ట్యాప్, నాలుగు తులాల బంగారం ఎత్తుకెళ్లారు. దీనికి సంబంధించిన దృశ్యాలు అపార్ట్ మెంట్ సీసీ టీవీ కెమెరాల్లో రికార్డయ్యాయి.

రేవ్ పార్టీ కలకలం

బెంగళూరు : బెంగళూరులో ఓ రేవ్ పార్టీని అక్కడి సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ (సీసీబీ) భగ్నం చేశారు. నగరంలోని ఎలక్ట్రానిక్ సిటీ సమీపంలో ఓ ఫాం హౌస్‌లో ఈ పార్టీ జరిగింది. స్థానిక జీఆర్ ఫామ్ హౌస్‌లో బర్త్ డే పార్టీ పేరుతో పెద్ద ఎత్తున రేవ్ పార్టీని నిర్వహించినట్లుగా బెంగళూరు సీసీబీకి సమాచారం అందడంతో వారు ఆకస్మిక దాడులు చేశారు. ఈ రేవ్ పార్టీలో భారీగా లిక్కర్ తో పాటుగా పెద్ద ఎత్తున డ్రగ్స్ కూడా యువతీయువకులు తీసుకున్నట్లు తెలుస్తోంది. జీఆర్ ఫామ్‌హౌస్ అనేది హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ వ్యక్తికి చెందినది పోలీసులు గుర్తించారు. ఆయన గోపాల్ రెడ్డికి చెందినదని పోలీసుల విచారణలో తేలింది. రేవ్ పార్టీలో పోలీసులు మాదక ద్రవ్యాలను భారీగా గుర్తించారు. ఈ పార్టీలో ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలకు చెందిన వారే అధికంగా ఉన్నట్లు బెంగుళూరు పోలీసులు గుర్తించారు. రేవ్ పార్టీలో తెలుగు సినీ పరిశ్రమకు చెందిన వారు కూడా ఉన్నారని తెలిసింది. ఈ రేవ్ పార్టీలో వైసీపీ ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్ పేరుతో పాస్ ఉన్న కారు కూడా గుర్తించినట్లు తెలిసింది. సీసీబీ సోదాల్లో ఎండీఎంఏ సహా పలు డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. మొత్తం ఐదుగురిని సీసీబీ అదుపులోకి తీసుకుంది. అయితే, సినీ నటి హేమ కూడా ఈ పార్టీలో పాల్గొన్నట్లుగా వదంతులు వచ్చాయి. దీనిపై ఆమె స్పష్టత ఇచ్చారు.నేను హైదరాబాద్ లోనే ఉన్నాను. నాకు బెంగుళూరు రేవ్ పార్టీతో సంబంధం లేదు. అనవసరంగా నన్ను లాగుతున్నారు. కన్నడ మీడియా, సోషల్ మీడియాలో వస్తున్న వార్తల్లో నిజం లేదు" అని సినీ నటి హేమ తెలిపారు. పార్టీలో లీడర్లు, టాలీవుడ్ సెలబ్రిటీలు బెంగళూరులో జల్సా చేస్తూ పట్టుబడ్డ 100 మందికి సంబంధించిన బిగ్ బ్రేకింగ్.. ఈ పార్టీకి పలువురు లీడర్లు, టాలీవుడ్ సెలబ్రిటీలు కూడా హాజరైనట్టు బెంగళూరు మీడియా రిపోర్ట్ చేస్తోంది. బెంగళూరులో ఎలక్ట్రానిక్ సిటీ సమీపంలోని ఫామ్‌హౌస్‌పై సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ దాడి చేసింది. ఉ.ఖీ ఫామ్‌హౌస్‌లో తెల్లవారుజాము 3గంటల వరకు పార్టీ జరిగినట్లు పోలీసులు చెబుతున్నారు. తనిఖీల్లో డ్రగ్స్ కూడా పట్టుబడటం సంచల నంగా మారింది. 17 ఎండీఎంఏ ట్యాబ్లెట్లు, కొకైన్ స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. బెంగళూరు, ఏపీ, తెలంగాణ నుంచి 100 మందికి పైగా హాజరయినట్లు తెలుస్తోంది. ఈ పార్టీలో 25 మందికి పైగా యువతులు ఉన్నట్లు చెబుతున్నారు.ఉఖీ ఫామ్‌హౌస్.. అంటే గోపాల్‌రెడ్డి ఫామ్‌హౌస్..? కాన్ కార్డ్ యజమాని గోపాల్‌రెడ్డి.. ఈయన ఫామ్‌హౌస్‌లో ఇంత పెద్ద పార్టీ ఎందుకు జరిగింది..? తెలంగాణకు చెందిన వాసు అనే వ్యక్తి ఈ పార్టీని హోస్ట్ చేసినట్లు చెబుతున్నారు. హైదరాబాద్‌కి చెందిన వాసు పూర్తి డీటెయిల్స్ ఏంటి..? పుట్టినరోజును ఇంత గ్రాండ్‌గా ఎందుకు ప్లాన్ చేశారు..? 100 మందిని పిలిచారు.. ఇందులో ఎఎఎఖలు, సెలబ్రిటీలు ఉన్నట్టుగా చెప్తున్నారు. దీనిపైనే ఇప్పుడు పూర్తి సమాచారం రాబట్టే పనిలో ఉన్నారు బెంగళూరు ఎలక్ట్రానికిక్ సిటీ పోలీసులు. సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ ఇప్పటికే ఈ రేవ్ పార్టీపై కేసు నమోదు చేసింది.ఈ రేవ్ పార్టీకి హైఎండ్, పోష్ కార్లు చాలా వచ్చాయ్. వాటిల్లో ఓ బెంజ్ కార్ ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యింది. దానికి కారణం.. ఆ కార్‌పై ఏపీ ఓఒం కాకాణి గోవర్ధన్‌రెడ్డి స్టిక్కర్ ఉంది. ఈ కారుతో తనకు ఎలంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఆ కారు తనది కాదని.. తన పేరును ఎవరో వాడుకుంటున్నారని చెప్పారు. రేవ్ పార్టీకి చాలా మంది సెలబ్రిటీలు కూడా హాజరైనట్టు చెప్తున్నారు. టాలీవుడ్‌కి చెందిన కొందరిని పోలీసులు విచారిస్తున్నట్టు సమాచారం. కన్నడ మీడియాలో నటి హేమ పేరు సర్కులేట్ అవుతోంది. తాను హైదరాబాద్‌లోనే ఉన్నానని హేమ స్పష్టం చేశారు. రేవ్ పార్టీలో తాను ఉన్నట్టు కన్నడ ఛానెల్స్‌లో, మీడియాలో వచ్చిన వార్తల్ని ఖండించారు.

హోటళ్లలో పాడైన ఆహారపదార్థాలు

హైదరాబాద్ : హైదరాబాద్ లో ఎక్కడ చూసిన హోటళ్లు, రెస్టారెంట్లు భారీగా కనిపిస్తుంటాయి. ఆహార ప్రియులు కూడా అంతే స్థాయిలో అక్కడికి వెళ్తుంటారు. ఇష్టమైన ఆహారాలను తినేందుకు ఆసక్తి చూపుతుంటారు. ఇక వీకెండ్స్ వస్తే?. చాలా కుటుంబాలు రెస్టారెంట్లకు వెళ్లాల్సిందే అన్నట్లు ఉంటుందపెద్ద పెద్ద హోటల్స్, రెస్టారెంట్లకు వె?ళ్తే ఆహార ప్రమాణాలను పాటిస్తారనే భావన అందరిలోనూ ఉంటుంది. అయితే చాలాచోట్ల అలాంటి పరిస్థితులు కనిపించటం లేదు. ఆకస్మికంగా చేస్తున్న తనిఖీల్లో వారి డొల్లతనం బయటపడుతున్న ఘటనలు వెలుగు చూస్తున్నాయి. హైదరాబాద్ లోని లక్డీకాపుల్ పరిధిలోని పలు హోటళ్లలో ఫుడ్ సెఫ్టీ కమిషనర్ టాస్క్ ఫోర్స్(తెలంగాణ) బృందాలు తనిఖీలు నిర్వహించాయి. ఇందులో షాకింగ్ నిజాలు బయటికి వచ్చాయి. లక్డీకాపుల్ లో ఉన్న 'రాయలసీమ రుచులు' హోటల్ లో అధికారులు తనిఖీలు చేపట్టారు. ఇక్కడ పాడైపోయిన పలు ఆహార పదార్థాలను గుర్తించారు. ఇందుకు సంబంధించిన వివరాలను అధికారులు పేర్కొన్నారు. పాడైపోయిన 20 కేజీల మైదా పిండిని గుర్తించారు. పురుగులు పట్టి పాడైపోయిన 2 కేజీల చింతపండును గుర్తించారు. ఉపయోగించే గడువు తేదీ ముగిసిన పాలను గుర్తించారు. 168 గోలిసోడా బాటిళ్లను సీజ్ చేశారు. వీటికి తయారీ లైసెన్స్ లేదు. వెజ్ – నాన్ వెజ్ నిల్వ చేసే పద్ధతిలో ప్రమాణాలను పాటించటం లేదు. హోటల్ లో పరిశుభ్రత సమస్యలు ఉన్నాయి. ఇదే ప్రాంతంలో ఉన్న లో కూడా అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఇక్కడ కూడా లోపాలను గుర్తించారు. ఆహార పదార్థాల నిల్వ నిర్వహణ పద్ధతులు సరిగా లేవని తేలింది. పరిశుభ్రతతో పాటు నీటి సమస్యలను గుర్తించారు. కొన్ని ఆహారపదార్థాలను విశ్లేషించేందుకు ల్యాబ్ కు పంపినట్లు అధికారులు ప్రకటించారు. ఖైరతాబాద్ లోని కామత్ హోటల్ లో కూడా తనిఖీలు జరిగాయి. తయారీ వివరాలు లేనినూడిల్స్ తో పాటు టీ పొడి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువు రూ. 25వేలుగా ఉంది.హోటళ్లు, రెస్టారెంట్లకు వెళ్లే ప్రజలు అక్కడ దొరికే ఆహారాల పట్ల జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ఆహార ప్రమాణాల విషయంలో అనుమానాలు ఉంటే వెంటనే ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నారు. ప్రజారోగ్యం దృష్ట్యా?. హోటళ్లు,రెస్టారెంట్లు పరిశుభ్రతతో పాటు నిర్ణయించిన ఆహార ప్రమాణాలను పాటించాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నారు.

ఎన్నికలను వదలని ఆ నలుగురు

కరీంనగర్ : అధికారమనేది ఒక మత్తు లాంటిది. దానికి అల వాటు పడ్డవారు దూరంగా జరగలేరు. ఏదో ఒక రూపంలో అధికారాన్ని దక్కించుకునేందుకు ప్రయత్నాలు చేస్తుంటారు.. పైగా మన సమాజం అధికారంలో ఉన్న నాయకులకే విలువ ఇస్తుంది. ఒకవేళ అధికారానికి దూరంగా ఉంటే ఆ నాయకులను సమాజం కూడా దూరం పెడుతుంది. ఇక కార్యకర్తల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. బెల్లం ఉన్నప్పుడే ఈగలు వాలినట్టు.. అధికారం ఉన్నప్పుడే కార్యకర్తలు, నాయకులు, ఇతర అధికారులు చుట్టూ ఉంటారు. అదే కోల్పోతే దూరం జరుగుతారు. అధికారం పోతే దాని పర్యవసనాలు ఎలా ఉంటాయో నాయకులు తెలుసు కాబట్టి.. దాన్ని కాపాడుకునేందుకు రకరకాల జిమ్మిక్కులు చేస్తుంటారు. తెలంగాణ రాష్ట్రంలో సరిగ్గా ఐదు నెలల క్రితం అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఆ తర్వాత ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలు జరిగాయి.. అయితే ఈ రెండు ఎన్నికల్లో కొంతమంది ప్రజాప్రతినిధులు పోటీ చేశారు. ఇంతకీ వారు ఎందుకు పోటీ చేశారు.. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో వారి పరిస్థితి ఏమిటి.. ఒకసారి పరిశీలిస్తే..

ఈటల రాజేందర్

భారత రాష్ట్ర సమితి నుంచి బయటికి వచ్చిన తర్వాత ఈటల రాజేందర్ భారతీయ జనతా పార్టీలో చేరారు. హుజురాబాద్ స్థానం నుంచి ఉప ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో హుజురాబాద్ తో పాటు మాజీ సీఎం కేసీఆర్ పై గజ్వేల్ స్థానంలో పోటీ చేశారు. అటు గజ్వేల్ తో పాటు ఇటు హుజురాబాద్ లోనూ ఈటల రాజేందర్ ఓడిపోయారు. దీంతో తన రాజకీయ భవితవ్యాన్ని కాపాడుకునేందుకు దేశంలోని అతిపెద్ద పార్లమెంట్ నియోజకవర్గమైన మల్కాజ్ గిరి నుంచి పోటీ చేస్తున్నారు. ఆయనకు ప్రత్యర్థులుగా భారత రాష్ట్ర సమితి నుంచి రాగిడి లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుంచి సునీతా మహేందర్ రెడ్డి పోటీ చేశారు. అయితే ఈ పోటీలో తాను విజయం సాధిస్తానని ఈటల రాజేందర్ ధైర్యంగా ఉన్నారు.

బండి సంజయ్..

బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంటు సభ్యుడిగా కొనసాగుతున్నారు. 2019 ఎన్నికల్లో ఆయన భారత రాష్ట్ర సమితి అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ పై అద్భుతమైన విజయాన్ని సాధించారు. ఆ తర్వాత ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ స్థానం నుంచి పోటీ చేసినప్పటికీ ఓడిపోయారు. ఈసారి కరీంనగర్ పార్లమెంటు స్థానం నుంచి మళ్లీ పోటీ చేశారు. 2019 ఎన్నికల్లో ప్రత్యర్థిగా ఉన్న బోయినపల్లి వినోద్ కుమార్ భారత రాష్ట్ర సమితి నుంచి పోటీ చేశారు. ఈసారి కాంగ్రెస్ పార్టీ నుంచి వెలిచాల రాజేందర్ రావు కూడా పోటీ చేశారు. గత ఎన్నికల్లో ద్విముఖ పోరు ఉంటే.. ఈసారి త్రిముఖ పోరు ఉంది. అయితే ఈ ఎన్నికల్లో తాను విజయం సాధిస్తానని బండి సంజయ్ గట్టి నమ్మకంతో ఉన్నారు.

ధర్మపురి అరవింద్

నిజామాబాద్ సిట్టింగ్ ఎంపీగా ఉన్న ధర్మపురి అరవింద్.. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో కోరుట్ల స్థానం నుంచి పోటీ చేశారు. అయితే ఆ స్థానంలో అరవింద్ ఓడిపోయారు. భారత రాష్ట్ర సమితి అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ విజయం సాధించారు. ఈ నేపథ్యంలో ధర్మపురి అరవింద్ మళ్లీ నిజామాబాద్ నుంచి ఎంపీగా పోటీ చేశారు. ధర్మపురి అరవింద్ కు ప్రత్యర్థిగా కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పోటీలో ఉన్నారు . అయితే ఈ ఎన్నికల్లో అటు జీవన్ రెడ్డి, ఇటు అరవింద్ తమ విజయంపై ధీమా వ్యక్తం చేస్తున్నారు.

జీవన్ రెడ్డి..

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో జీవన్ రెడ్డి సుదీర్ఘమైన అనుభవం ఉన్న రాజకీయ నేత. జగిత్యాల అసెంబ్లీ స్థానంలో పలుమార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఈ స్థానం నుంచి ఓడిపోవడంతో .. ఎమ్మెల్సీగా పోటీ చేశారు . ఆ ఎన్నికల్లో జీవన్ రెడ్డి విజయం సాధించారు.. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జగిత్యాల అసెంబ్లీ స్థానం నుంచి జీవన్ రెడ్డి పోటీ చేసి ఓడిపోయారు. ఇప్పుడు ఆయన నిజామాబాద్ స్థానం నుంచి పార్లమెంటు సభ్యుడిగా పోటీ చేశారు. అయితే ఈ స్థానంలో తాను విజయం సాధిస్తానని జీవన్ రెడ్డి చెబుతున్నారు. జీవన్ రెడ్డికి ప్రత్యర్థిగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ ఉన్నారు. వీరిద్దరి మధ్య పోటీ హోరాహోరీగా జరిగిందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

కొప్పుల ఈశ్వర్

గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వంలో షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ మంత్రిగా కొప్పుల ఈశ్వర్ పని చేశారు . ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో ధర్మపురి స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఈ క్రమంలో పెద్దపల్లి పార్లమెంటు స్థానం నుంచి భారత రాష్ట్ర సమితి అభ్యర్థిగా పోటీలో ఉన్నారు.. సింగరేణి ఓట్లు అధికంగా ఉండే పెద్దపల్లి నియోజకవర్గం లో ఈసారి కచ్చితంగా తన గెలుస్తానని ఈశ్వర్ చెబుతున్నారు. మరోవైపు ఈశ్వర్ కు పోటీగా గడ్డం వంశీకృష్ణ ఉన్నారు. వంశీకృష్ణ గడ్డం వివేక్ కుమారుడు.. కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు దివంగత వెంకటస్వామి అలియాస్ కాకా కు మనవడు. అయితే ఎన్నికల్లో తాను విజయం సాధిస్తానని వంశీకృష్ణ చెబుతున్నారు.

నిరుపేద కుటుంబానికి అండగా రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ

వాస్తవ నేస్తం,గుడిహత్నూర్: మండలం లింగాపూర్ గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన బేంబేరి స్వరూప (38)గత కొన్నేళ్లుగా తీవ్ర అనారోగ్యంతో బాధ పడుతు సోమవారం మృతి చెందడంతో విషయం తెలుసుకున్న రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు సత్యరాజ్ ఉపారపు అంత్యక్రియల నిమిత్తం తక్షణ సహాయార్థం రత్న సాన్వి వెల్ఫర్ సొసైటీ ద్వారా బాధిత కుటుంబ సభ్యులకు రూ.5 వేలు అందజేశారు. తన తల్లి జ్ఞాపకార్థం సొసైటీ ద్వారా పేదలకు సేవలు అందించుటకు తాను ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటానని అయన అన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి మనో ధైర్యాన్నిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శ్రీరంగ్, విష్ణు కాంత్, కేశవ్, మాజీ సర్పంచ్ సుభాష్, బలవంత్, రాహుల్, తదితరులు ఉన్నారు.

శిక్షణ తరగతులు ప్రారంభించండి ఏవో కి వినతిపత్రం అందజేత

వాస్తవ నేస్తం,ఖమ్మం: ఉమ్మడి జిల్లాలో ఉన్న గ్రామీణ వైద్యులకు శిక్షణ తరగతులు ప్రారంభించాలని గ్రామీణ వైద్యుల సమాఖ్య సంఘాల జెఎసి నాయకులు ఆర్ఎంపిడబ్ల్యూఏ జిల్లా అధ్యక్షార్యదర్శులు బొమ్మినేని కొండలరావు బోయినపల్లి శ్రీనివాస్ రావు, మైనారిటీ సంఘం రాష్ట్ర నాయకులు నజీర్ధున్ జిల్లా అధ్యక్షుడు హసన్ గ్రామీణ పట్టణ ఐక్యవేదిక అధ్యక్షుడు పిల్లలమర్రి సుబ్బారావు లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఆర్ఎంపి ల ఫస్ట్ ఎయిడ్ సెంటర్ లపై ఎన్ఎంసి టిస్ఎంఎసి లు కలిసి సంయుక్తంగా చేస్తున్న దాడులపై డిఎండ్ హెచ్ఎం కార్యలయంలో అందుబాటులో ఉన్న ఏవో మోత్యా నాయక్ కి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో తమకు శిక్షణ ఇచ్చారని తిరిగి అదే తరహ శిక్షణ ఇవ్వాలన్నారు.

ఆర్ఎంపిలకు అండగా నిలవండి..

గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు అతీ తక్కువ ఖర్చుతో ఇరవై నాలుగు గంటలు అందుబాటులో ఉంటూ వైద్యం అందిస్తున్న తమ పై ఎన్ఎంసి టిఎస్ఎంఎసి చేస్తున్న దాడులతో ఇబ్బందులు పడుతున్నామని తమకు అండగా నిలవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ని సీపీఎం కార్యలయంలో కలసి సమస్యలు వివరించారు. ప్రధాన సమస్య అయిన 428 జీవో ని సవరించాలని జీవో సవరించే వరకు తమకు మద్దతుగా నిలవాలన్నారు. ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క'తో మాట్లాడి అందరం కలిసి రాష్ట్ర ప్రభుత్వం ద్రుష్టికి విషయాన్ని తీసుకెళ్దామని హామీ ఇచ్చారు. పరిమితికి మించి వైద్యం చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే వైద్యం చేయకుండా ప్రాథమిక చికిత్స మాత్రమే ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సమాఖ్య(జేఎసి)నాయకులు కొంగర గోపి ఎస్వీ రామారావు, షేక్ నాగుల్ మీరా, గోపాల్ పుల్లారెడ్డి, రహీం, రబ్బానీ, రామారావు, ఖదీర్, ఖాసీం పాషా, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక వాహనం పట్టివేత

వాస్తవ నేస్తం,కోటగిరి: పోతంగల్ మంజీరా నది నుండి ఆదివారం రాత్రి అక్రమ ఇసుక తరలిస్తున్న బొలెరో వాహనాన్ని ఇంగ్లీషులో పట్టుకున్నారు. ప్రభుత్వ అనుమతులు తీసుకొని ఇసుక రవాణా చేయాలన్నారు. లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై సందీప్ హెచ్చరించారు.

ఇళ్లు లేని ప్రతి ఒక్కరికి ఇల్లు ఇస్తాం

ఖమ్మం : ఖమ్మం రూరల్ మండల పర్యటన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.మంత్రి మాట్లాడుతూ మీ అందరి దీవెనలతో ఎమ్మెల్యేగా గెలిచినా. తెలంగాణాలో మార్పు కావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నాం. ఇళ్ళు లేని ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తాం. గ్రామంలో ఉన్న పాఠశాల,రోడ్లు,కమ్యూనిటీ హాల్ నిర్మాణం త్వరలోనే పూర్తి చేపిస్తాం. త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, పెన్షన్లు ఇస్తాం. పాలేరు నియోజకవర్గం నా సొంత ఇల్లు. ఎన్నికల కోడ్ అయిపోగానే నియోజకవర్గంలో అభివృద్ధి పనులు మొదలవుతాయి. అడిగిన సమస్యలే కాకుండా అడగని సమస్యలు కూడా పరిష్కరిస్తా. ప్రజలు అడిగిన కోరికలు తీర్చే బాధ్యత నాది. భవిష్యత్ లో ఏ సమస్య వచ్చినా ఇందిరమ్మ కమిటీ ద్వారా నాకు తెలియచేయండి. ప్రజలందరూ సంతోషంగా ఉండాలని మీ పెద్ద కొడుకు గా పనిచేస్తానని అన్నారు.

అకాల వర్షానికి తడిసిన వడ్లను యుద్ధ ప్రతిపాదికన కొనుగోలు చేయాఇ

పెద్దపల్లి : పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ను బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి సందర్శించి రైతుల సమస్యను అడిగి తెలుసుకున్నారు. వడ్ల కొనుగోలు కేంద్రలలో నిల్వ ఉన్న వడ్ల ను ప్రభుత్వం వెంటనే యుద్ధ ప్రతిపదికన కొనుగోలు చేయాలనీ,పంట చేతికి వచ్చిన సమయంలో అకాల వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు, రానున్న రోజుల్లో మరిన్ని వర్షలు కురిసే అవకాశం ఉండటం వలన వడ్ల కొనుగోలు కేంద్రలలో ఉన్న వడ్ల ను వెంటనే కొనుగోలు చేయాలి,గతంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు అదనంగా 500 రూపాయల బోనస్ ఇవ్వలని,వడ్లకి ఇచ్చే ధరను గ్రేడ్ సిస్టమ్ లేకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు....